పారిశుధ్య కార్మికురాలికి చీరలు, టవల్స్ అందజేస్తున్న అదనపు కలెక్టర్ అరుణశ్రీ

కార్మికులు పీపీఈ కిట్స్ ధరించాలి

జ్యోతినగర్, మార్చి 15: మున్సిపల్ పారిశుధ్య కార్మికులు తప్పనిసరిగా పీపీఈ కిట్స్ ధరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సూచించారు. ఎన్టీపీసీ ఈడీసీ హాల్‌లో శనివారం రామగుండం నగరపాలక సంస్థ పారిశుధ్య కార్మికులకు వస్తువులు చీరలు, టవల్స్ పంపిణీ చేసి, మాట్లాడారు. స్వచ్ఛ సర్వేక్షన్‌లో భాగంగా సర్వేక్షన్ క్యాటగిరీ వారిగా మార్కులను వివరించారు. పీపీఈ కిట్స్ ధరించకపోవడంతో కలిగే నష్టాలు, అనర్థాలను కార్మికులకు వివరించారు. ఇక్కడ రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి, ఈఈ రామన్, తదితరులు ఉన్నారు.

నోటిఫికేషన్‌ను రద్దు చేయాలి

గోదావరిఖని, మార్చి 15: సింగరేణిలో అవుట్ సోర్సింగ్ ద్వారా చీఫ్ మెడికల్ ఆఫీసర్, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పోస్టులను భర్తీ చేసేందుకు గానూ యాజమాన్యం జారీ చేసిన నోటిఫికేషన్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో జరిగిన యూనియన్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీలో కొనసాగుతున్న పాత విధానాన్ని రద్దు చేసి, వైద్య విభాగంలో భర్తీకి ప్రైవేట్ వారికి ఇవ్వడంతో సంస్థ, కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఈ నియామక కాల భర్తీ నోటిఫికేషన్‌ను ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందని, ఈ నిర్ణయాన్ని యాజమాన్యం వెనక్కి తీసుకోవాలన్నారు. ఇక్కడ యూనియన్ నేతలు కనకరాజ్, సిర్ర మల్లికార్జున్, తాళ్లపెల్లి మల్లయ్య, పడాల కనకరాజు, సంగి సమ్మయ్య, రాజిరెడ్డి, కుమార్, నరేశ్ ఉన్నారు.

యువకుడి ఆత్మహత్య

జ్యోతినగర్, మార్చి 15: ఎన్టీపీసీ అన్నపూర్ణ కాలనీకి చెందిన దయా ప్రసన్నకుమార్ (29) శనివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎన్టీపీసీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రసన్నకుమార్ తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మతాత వద్ద ఉంటున్నాడు. కొన్ని రోజులుగా మానసిక వ్యాధికి సంబంధించిన మందులు వాడుతున్నాడు. ఈ క్రమంలో మనసిక్‌స్థితి సరిగాలేక ఇంటిమెట్లకు ఉన్న ఇనుపరాడ్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ప్రసన్నకుమార్ సోదరుడు పవన్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అడవిశ్రీరాంపూర్‌లో గ్రామసభ

ముత్తారం, మార్చి 15: అడవిశ్రీరాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. మానేరులో బోర్‌వేసి గ్రామానికి తాగునీరు అందించాలని, గ్రామంలో ఎయిర్‌టెల్ 5జీ టవర్ పనులను నిలిపివేయాలని, పొట్టదశకు వచ్చిన పొలాలకు ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరందించాలని గ్రామస్తులు కోరగా, ఉన్నతాధికారులకు నివేదిస్తానని ఎంపీడీవో సురేశ్ తెలిపారు. ఇక్కడ ఎంపీవో గోవర్దన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కీర్తన, గ్రిడ్ ఏఈ శ్రేయ, ఇరిగేషన్ ఏఈ సమీయొద్దీన్, కార్యదర్శి మల్లీశ్వరి, ఆశ కార్యర్తలు, ఫీల్డ్ అసిస్టెంట్ పావని, తదితరులు ఉన్నారు.

సహాయ ఉపకరణాల పంపిణీ

దివ్యాంగులకు వీల్ చైర్లు, ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న డైరెక్టర్

సుల్తానాబాద్‌రూరల్, మార్చి 15: గర్రెపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలింకో సంస్థ, విద్యాశాఖ సంయుక్తంగా ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలు, దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను 122మందికి శనివారం జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శారద పంపిణీ చేశారు. ఇక్కడ సమగ్రశిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్లు కవిత, ఎండీ అజమ్, ఎంఈవో రాజయ్య, హెచ్ఎం కవిత, సమగ్ర శిక్ష ప్రత్యేక ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

విజిటర్లకు నో ఎంట్రీ

రామగిరి మార్చి 15: ఆర్జీ–3 జీఎం కార్యాలయానికి కార్మికులు, కాంట్రాక్టర్లు, ఇతర విజిటర్లు లోనికిరాకుండా గత వారం నుంచి ప్రధాన ద్వారం మూసివేశారు. అక్కడి ఉద్యోగులను చిన్నద్వారం నుంచి మాత్రమే అనుమతి ఇస్తున్నారు. ఆఫీస్ ఉద్యోగులు, కార్మికులు విజిటర్లతో నిత్యం రద్దీ ఉండే ఆర్జీ–3 జీఎం ఆఫీస్ ప్రస్తుతం హెడ్ బాస్ తీరుతో బోసిపోయింది. గుర్తింపు, ప్రాతినిధ్యం కార్మిక సంఘాలు తమకు ఏమి పట్టన్నట్టు వ్యవరిస్తున్నట్లు కార్మికులు ఆరోపించారు. సీఎండీ దృష్టిసారించి గేట్ మూసివేతపై ప్రక్షాళన చేపట్టాలనిన్నారు.

బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యం

మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకులు

పెద్దపల్లి టౌన్, మార్చి15: బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని మాదిగ శక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు బొంకూరి సురేందర్ పేర్కొన్నారు. శనివారం కాన్సీరాం జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ మాట్లాడుతూ, కాన్సీరాం చూపిన బాటలో దేశ ప్రజలందరూ రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్నారు. ఇక్కడ బీసీ సంఘాల నాయకులు మంద భాస్కర్‌యాదవ్, గద్దల వినయ్‌కుమార్, తూముల శ్రీనివాస్‌పటేల్, బొడ్డుపల్లి రామ్మూర్తి, కల్లేపల్లి రవి, సంతోష్, కుక్క అశోక్, తాళ్లపల్లి అంజయ్య, ఈశ్వర్, రాజుచ నవీన్, రాజేందర్, భూమయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ విద్యార్థుల దత్తత కార్యక్రమం

కమాన్‌పూర్, మార్చి 15: రామగుండం సింగరేణి ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన 150మంది (2024 బ్యాచ్) విద్యార్థులు శనివారం పేరపల్లి గ్రామంలో కుటుంబాల దత్తత కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రిన్సిపాల్ హిమబిందుసింగ్ ఆదేశాల మేరకు కుటుంబాల వివరాలు సేకరించారు. జీవన స్థితిగతులు, ఆరోగ్యపు అలవాట్లలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సలహాలు అందజేశారు. ఇక్కడ హెచ్‌వోడీ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ కావ్య రాసన్, ఆరోగ్య బోధకులు తిరుపతిరెడ్డి, టీ నాగరాజు, ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిసింగ్, ఎంఎల్‌హెచ్‌పీ సంగీత ఉన్నారు.

పరీక్షా ప్యాడ్ల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్, మార్చి15: వెన్నంపల్లి హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు గంగిసెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ హుజూరాబాద్ ఆధ్వర్యంలో రిటైర్డ్ టీచర్ గంగిసెట్టి జగదీశ్వర్ శనివారం పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఎం, టీచర్లు ఉన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- అధికారులతో సమావేశం

రామగిరి: మ్యాప్ ద్వారా లద్నాపూర్, రాజాపూర్ గ్రామాలను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, మార్చి15: పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమావేశమై, మాట్లాడారు. గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులను త్వరగా పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ పనులు, సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల కాంపౌండ్ వాల్ పనులు, రెసిడెన్షియల్ పాఠశాలల, హస్టల్స్ మరమ్మతులకు నిధులు మంజూరు చేశామని, సమ్మర్ సీజన్ పూర్తయ్యేలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధిహామీ కింద మంజూరు చేసిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి, ఈనెల 20లోపు బిల్లులు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఈఈ గిరీష్‌బాబు, సీపీవో రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్అండ్ఆర్‌లో అభివృద్ధికి చర్యలు

రామగిరి మార్చి15: సింగరేణికి సంబంధించి లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సింగరేణి ఆర్జీ–3 ఓసీపీ–2 ప్రాజెక్ట్, లద్నాపూర్, రాజాపూర్ భూనిర్వాసిత గ్రామాలను పరిశీలించి, మాట్లాడారు. లద్నాపూర్‌లో ఇండ్ల కింద ఉన్న 88ఎకరాల భూమిని సైతం తప్పనిసరిగా సింగరేణికి అప్పగించాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. లద్నాపూర్ ఆర్అండ్ఆర్ కాలనీ వద్ద మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్డు మళ్లింపు, నీటి పారుదలశాఖ కాలువల మళ్లింపునకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సూచించారు. గ్రామంలో శ్రీరామనవమి వేడుకల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని, తాగునీటి సమస్య లేకుండా సింగరేణి అధికారులు చూసుకోవాలన్నారు. 4డిసెంబర్ 2024నాడు వచ్చిన స్వల్ప భూకంపంతో పెద్దపల్లి మంథని రోడ్డు, కాల్వలో చిన్న క్రాక్స్ ఏర్పడ్డాయని, వీటిని సరిచేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో మంథని ఆర్డీవో సురేశ్, సింగరేణి ఆర్జీ–3 జీఎం ఎన్ సుధాకర్‌రావు, ఈఈ ఆర్ అండ్ బీ భావ్ సింగ్, రామగిరి తహసీల్దార్ సుమన్ పాల్గొన్నారు.

లారీని ఢీకొట్టిన ఆటో

- పలువురు విద్యార్థులకు గాయాలు

సుల్తానాబాద్‌రూరల్, మార్చి 15: ఆగి ఉన్న లారీని ఆటో ఢీకొనడంతో ఐదుగురు పదో తరగతి విద్యార్థులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెద్దపల్లికి చెందిన పలువురు విద్యార్థులు సుల్తానాబాద్‌లోని ఓ ప్రైవేట్ స్కూల్ పదో తరగతి చదువుతున్నారు. ప్రతిరోజూ వీరు ఒక ఆటోలో స్కూల్ వచ్చేవారు. శనివారం వీరిని తీసుకువచ్చే ఆటో రాకపోవడంతో సుల్తానాబాద్ బస్టాండ్ వద్ద మరో ఆటో ఎక్కి పెద్దపల్లికి బయలుదేరారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల స్టేజీ సమీపంలో ఆగిఉన్న లారీని ఆటో ఢీకొనడంతో ఐదుగురు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా, స్థానికులు వెంటనే పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. అదిత్య అనే విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో కరీంనగర్‌కు తరలించారు. పెద్దపల్లి ట్రాఫిక్ సీఐ అనిల్‌కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ఎస్ఐ శ్రావణ్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలు తెలుసుకున్నారు.

జిల్లాలో 426 మంది క్షయ వ్యాధిగ్రస్తులు

పెద్దపల్లి, మార్చి15: జిల్లాలో 426 మంది క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ అన్నప్రసన్న కుమారి శనివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా నిక్షయ్‌శివిర్ 100రోజులుపాటు 1,22,421మందికి టీబీ స్క్రీనింగ్ చేసి 12,635 మందిని టీబీ అనుమానితులను గుర్తించామన్నారు. 8,417 మందికి తెమడ, 12,179మందికి ఎక్స్‌రే పరీక్ష నిర్వహించామన్నారు. తెమడ పరీక్ష ద్వారా 220మంది, ఎక్స్‌రే ద్వారా 206మందిని వ్యాధిగ్రస్తులుగా గుర్తించామన్నారు.

పన్నులు చెల్లించాలి

పెద్దపల్లి, మార్చి15: ఈ ఆర్థిక సంవత్సరం (2024–2025) ముగుస్తున్నందున ప్రతిఒక్కరూ ఇంటి పన్నులు, నల్ల బకాయిలు, ట్రేడ్ లైసెన్స్ ఈనెల 31 లోగా చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఎల్ఆర్ఎస్ నిర్ణీత కాల వ్యవధిలో చెల్లించి 25శాతం రాయితీ పొందాలన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

మంథని, మార్చి15: మంథని పట్టణంలోని ఏడో వార్డులో జరుగుతున్న అభివృద్ధి పనులను మంథని మాజీ ఉప సర్పంచ్ ఇనుముల సతీశ శనివారం పరిశీలించారు. ఆయన వెంట వార్డు ప్రజలు జంబోజు సమ్మయ్య, మండల మొగిళి, జంబోజు వెంకటేశ్వర్లు, జంబోజు రమేశ్, బుచ్చన్న, భాస్కర్, నూతి సతీశ్, మియ్యాపురం సతీశ్, మిట్ట అచ్యుత్ ఉన్నారు.

మద్యం మత్తులో.. చెరువులో పడి మృతి

సమ్మయ్య (ఫైల్)

ముత్తారం, మార్చి 15: లక్కారం గ్రామానికి చెందిన ముదురుకోళ్ల సమ్మ య్య (45) మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో భార్యను కొట్టడంతో మూడేండ్లుగా క్రితం పుట్టింటికి వెళ్లింది. శుక్రవారం సాయంత్రం లక్కారం చెరువు కట్టపై సమ్మయ్య దుస్తులు, ఆధార్‌కార్డు ఉండడంతో స్థానికులు బాధిత కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వారి వచ్చి చూసేసరికి చెరువులో సమ్మయ్య మృతదేహం కనిపించింది. సమ్మయ్య తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ నరేశ్ తెలిపారు.

డ్రగ్స్ నష్టాలపై విస్తృత ప్రచారం

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దాసరి వేణు

పెద్దపల్లి, మార్చి15: జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్‌తో కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో మాదకద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదకద్రవ్యాల వాడకం, నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణకు శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగంతో కలిగే నష్టాలపై చర్చించారు. ఇక్కడ డీఏవో దోమ ఆదిరెడ్డి, పెద్దపల్లి ఏసీపీ జీ కృష్ణ, కలెక్టరేట్ పర్యవేక్షకుడు ప్రకాశ్ ఉన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

ధర్మారం, మార్చి15: నంది మేడారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం 41మంది టీబీ వ్యాధిగ్రస్తులకు మండల వైద్యాధికారి డాక్టర్ అనుదీప్, డాక్టర్ సుస్మిత శనివారం న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. ఇక్కడ హెచ్ఈవో నరసింహారెడ్డి, పీహెచ్ఎన్ విజయ లలిత, సూపర్‌వైజర్ జయ జీవరాణి, హెల్త్ అసిస్టెంట్ అట్ల దామోదర్‌రెడ్డి, ఫార్మసిస్ట్ కృష్ణ, సిబ్బంది ఉన్నారు.

ఉత్తమ సేవలకు ఉగాది పురస్కారాలు

గోదావరిఖని/రామగిరి: సినీహీరో సుమన్ చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న ఒడ్డెపల్లి సందీప్‌కుమార్, మల్లేశ్ యాదవ్

గోదావరిఖని/రామగిరి, మార్చి15: జిల్లాలో వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి తార ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో హైదరాబాద్ రవీంద్రభారతిలో అఖిల భారత ఉగాది కళ ఉత్సవ్ పురస్కారాలు ప్రదానం చేశారు. గోదావరిఖని జవహర్‌నగర్‌కు చెందిన ప్రముఖ కళాకారుడు స్వర్గీయ ఒడ్డెపల్లి బాణయ్య కుమారుడు ఒడ్డెపల్లి సందీప్‌కుమార్ ఫోక్‌ఆర్ట్స్, సింగర్ రాణిస్తున్నాడు. ఈ క్రమంలో సినీ హీరో సుమన్, మధ్యప్రదేశ్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నాడు. అలాగే ఖనికి చెందిన సింగరేణి సివిల్ విభాగం వాల్వో ఆపరేటర్ కందూరి బుచ్చయ్య కొవిడ్, సింగరేణి రెస్క్యూలో అందిస్తున్న సేవలకు ఈ పురస్కారం లభించగా, కళా రంగం ఫిలీం డైరెక్టర్, సామాజిక కార్యకర్తగా రాణిస్తున్న లింగంపల్లి రాజేశ్‌కు కూడా పురస్కారం లభించింది. రామగిరి మండలం నవాబ్‌పేకు చెందిన ప్రముఖ ఒగ్గు కథ కళాకారుడు సింగరవేణి మల్లేశ్‌యాదవ్‌కు ఉగాది పురస్కారం దక్కింది. తార ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ అధ్యక్షుడు సంకె రాజేశ్, సభ్యులకు మల్లేశ్‌యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీనివాసరావు

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 15: ఉద్యోగులు వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని అదనపు జిల్లా న్యాయమూర్తి డాక్టర్ టీ శ్రీనివాసరావు సూచించారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అదనపు జిల్లా న్యాయస్థానంలో కోర్టు సిబ్బందికి నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధులపై అప్రమత్తంగా ఉంటూ జవాబుదారీతనంగా పని చేయాలన్నారు. కోర్టు సిబ్బంది ఒకరికొకరు విధుల్లో సహాయ సహకారాలు అందిస్తూ పని పూర్తి చేయాలన్నారు.సమస్యలుంటే అధికారులకు విన్నపించుకుంటూ పరిష్కరించుకోవాలన్నారు. ఇక్కడ కోర్టు ఏవో శ్రీనివాసరాజు, లేబర్‌కోర్టు సూపరింటెండెంట్ శ్రీధర్, తిరుపతమ్మ ఉన్నారు.

కృత్రిమ మేధతో విద్యాబోధన ప్రారంభం

జ్యోతినగర్, మార్చి 15: ప్రభుత్వ పాఠశాలలో మూడో తరగతి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థులకు ప్రవేశ పెట్టిన కృత్రిమ మేధ ద్వారా విద్యాబోధన శనివారం ప్రారంభించినట్లు రామగుండం ఎంఈవో గడ్డం చంద్రయ్య తెలిపారు. మండలంలో రామగుండం ఎపీఏస్, మల్యాలపల్లి, గోదావరిఖనిలోని గాంధీ పార్క్ పాఠశాలలో ఈ విద్యాబోధనను ప్రారంభించామన్నారు. చదువులో వెనుబడిన విద్యార్థులకు ప్రత్యేక బోధన ఉంటుందన్నారు. అలాగే గౌర్హాజరు విద్యార్థులు, కనీస సామర్థ్యాలు పొందని విద్యార్థులకు కాంపిటేషన్ ద్వారా ఉపాధ్యాయులు బోధన చేయనున్నట్లు పేర్కొన్నారు.

మెరుగైన సేవలందిస్తున్నాం

పెద్దపల్లి, మార్చి16: వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలందిస్తున్నామని పెద్దపల్లి ఎస్ఈ కంకటి మాధవరావు శనివారం ఒక ప్రకటలో పేర్కొన్నారు. అసెట్ మ్యాపింగ్ ట్రాకింగ్‌లో 33కేవీ, 11కేవీ స్తంభాలకు యూనిక్ పోల్ నంబర్ పెయింటింగ్ ప్రక్రియను చేపట్టామన్నారు. ఎక్కడ సమస్య ఉత్పన్నమైతే వెంటనే ఆ ఫోల్ నంబర్ ద్వారా అక్కడి లొకేషన్ మ్యాపింగ్ తెలుసుకొని అక్కడికెళ్లి సమస్యను పరిష్కరిస్తున్నామని తెలిపారు.

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under: Sri Jakkula Srinivas S/o Shankaraiah R/o Maruthinagar, Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

ACC roofed house bearing H.No. 18-6-164/1/a constructed in the open land in to an extent of 181.50 Square yards in Sy.No. 663 situated at Maruthinagar locality of Godavarikhani of Jangam revenue shivar of Ramagundam Mandal of Peddapalli District bounded as under:
East: House of Puli Sammaiah bearing H.No. 18-6-163
West: House of Jakkula Shankaraiah bearing H.No. 18-6-164/1
North: House of S.Bharathi bearing H.No. 18-6-130/1
South: Road

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within (7)days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ శరత్ కుమార్ బర్ల, S/o. రాజమౌళి, వయస్సు: 33, వృత్తి: బిజినెస్, H.No. 6–22, గ్రా|| జూలపల్లి, మం|| కమాన్‌పూర్, జి|| పెద్దపల్లి, జూలపల్లి గ్రామము కోడ్ నెంబరు 2008006 యందలి సర్వే నెం 373, విస్తీర్ణము 242.00 చదరపు గజములు సరియగు 202.34 చదరపు మీటర్లు ఖాళీ ప్లాటును జతపరిచిన ప్రకారము గల హద్దులు లో కల ఈ హద్దులు.
తూర్పు: 9 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
పడమర: సాగర్ల మహేష్ గారి ఖాళీ స్థలము
ఉత్తరం: జూలపల్లి–కమాన్‌పూర్ రోడ్డు
దక్షిణం: గుర్రాల రాధమ్మ గారి ఖాళీ స్థలము
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాదీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వావిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ఎల్ఆర్ఎస్ ఫీజు వసూలు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో బుచ్చయ్య

ధర్మారం, మార్చి15: ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తుదారుల నుంచి ఫీజు వసూలు ప్రక్రియను పూర్తి చేయాలని డీపీవో, మండల ప్రత్యేక అధికారి వీరబుచ్చయ్య జీపీ కార్యదర్శులను ఆదేశించారు. శనివారం ధర్మారం పంచాయతీ కార్యాలయంలో జీపీ కార్యదర్శులతో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రభుత్వ విధివిధానాలను వివరించారు. అనంతరం మండల కేంద్రంలోని ఎస్టీ మినీ బాలికల గురుకుల విద్యాలయాన్ని సందర్శించారు. డైనింగ్‌హాల్ పనులను పరిశీలించారు. ఇక్కడ ఎంపీవో రమేశ్, పీఆర్ డీఈఈ రాజమౌళి, ఏఈ రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

మంథని, మార్చి15: మంథని పట్టణంలో పాట్లు కొనుగోలు చేసిన ప్రజలు ఎల్ఆర్ఎస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మనోహర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, ఈ నెల 31లోగా 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చెల్లించాలన్నారు. అదే విధంగా పట్టణంలోని ట్రేడ్ లైసెన్స్ హోల్డర్స్ సైతం తమ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

పెద్దపల్లి సుందరీకరణకు సహకరించాలి

పెద్దపల్లి/పెద్దపల్లి టౌన్, మార్చి15: పెద్దపల్లి పట్టణ సుందరీకరణకు ప్రజలు తమవంతు పూర్తి సహకారం అందించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ కోరారు. శనివారం పట్టణంలోని అమర్‌నగర్‌లో హార్డువేర్, స్టీల్‌రైలింగ్ షాపు, ప్లైవుడ్ వ్యాపార సముదాయాల ముందు చెత్త వేసిన మూడు షాపుల నిర్వాహకులకు రూ.2వేలచొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణాన్ని స్వచ్ఛపెద్దపల్లిగా తీర్చిద్దిదాలంటే వ్యాపార సముదాయల ముందు చెత్త వేయవద్దని, షాపు ముందుకు వచ్చే పారిశుధ్య సిబ్బందికి చెత్త అందించాలని సూచించారు. ఇప్పటికైనా ప్రజలు, వ్యాపార వర్గాలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీటిని ప్రతి ఒక్కరూ పొదుపుగా వాడుకోవాలని, సూచించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామ్మోహన్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ అనిల్, వార్డు ఆఫీసర్లు లక్ష్మి, నర్సయ్య, వసీం, తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

సుల్తానాబాద్‌రూరల్, మార్చి15: గర్రెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వివిధ పాఠశాలలకు చెందిన 380మంది విద్యార్థులకు మొదటి విడుతగా కంటిఅద్దాలను జిల్లా వైద్యాధికారి అన్న ప్రసన్నకుమారి పంపిణి చేశారు. 1,660మందికి కంటి పరీక్షలు నిర్వ హించి, 1,259 మందికి కంటి అద్దాలను సిపారసు చేశామన్నారు. ఇక్కడ డాక్టర్ కిరణ్ కుమారి, ప్రోగ్రామ్ అధికారి (ఆర్‌బీఎస్‌కే), వైద్యాధికారులు ఉన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ధర్మారం, మార్చి15: మహిళలు కేంద్ర ప్రభు త్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ సూచించారు. శనివారం మల్లాపూర్‌లోని ప్రకాశ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై మహిళలకు అవగాహన కల్పించారు. ఇక్కడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ విజయ నిర్మల, మహిళలు, తదితరులు ఉన్నారు.

NOTICE

IN THE COURT OF THE HON'BLE PRL. DISTRICT JUDGE AT SIRCILLA.
O.S.No. 95 of 2018

Between:-
Ummenthula Venkata Harshwardhan Reddy
@ Mandadi Venkata Harshwardhan Reddy ...Plaintiff
AND
Ummenthula Venkata Raghuram Reddy & others ...Defendants

To,
1.Ummenthula Venkata Raghuram Reddy s/o late Jagannatha Reddy, aged 58 years, occ: Govt. lecturer is the defendant no.1,
2.Smt. Manjula w/o late U.V. Gunavardhan reddy, aged 47 years, occ: household is the defendant no.2,
3.Ummenthula Venkata Yashowardhan Reddy s/o late U.V. Gunavardhan reddy, major, occ: Student is the defendant No.3.
4.Ummenthula Venkata Kamalakar Reddy s/o late Jagannatha Reddy, aged 45 years, occ: agriculture is the defendant no.4,
All are r/o Ananthapalli village, Boinipalli Mandal of Rajanna Sircilla District.

Take notice that the above named plaintiff filed above suit O.S.No. 95 of 2018 against you all and the above suit is posted on: 02-04-2025 at 10-30 A.M. for your appearance.
So, you all have to appear personally or through advocate on 02-04-2025 at 10-30 A.M. before the above said court in the above suit vide O.S.No. 95 of 2018, failing which above said matter will be decided in your absence as per law.
// By order of the court //
Sd/- **KODAM SATYANARAYANA**
ADVOCATE, Sircilla.

పరీక్ష సామగ్రి అందజేత

వడ్కాపూర్‌లో ప్యాడ్లు, పెన్నులు అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి, మార్చి 15: వడ్కాపూర్‌లో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శనివారం నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ పరీక్ష సామగ్రి అందజేశారు. వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి మండల టాపర్లుగా నిలువాలని ఆకాంక్షించారు. ఇక్కడ హెచ్ఎం దూస రమేశ్, నేతలు కన్నం రమేశ్, ఆకుల లక్ష్మీనారాయణ, లక్ష్మయ్య, అన్నుమియా, ఖాజ, కనకయ్య ఉన్నారు.

ఇంటర్ పరీక్షకు 93.6శాతం హాజరు

పెద్దపల్లి, మార్చి15: జిల్లాలో శనివారం జరిగిన ఇంటర్ సెకండియర్ పరీక్షకు 93.6శాతం విద్యార్థులు హాజరయ్యారని డీఐఈవో దాసరి కల్పన శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మ్యాథ్స్ 2బీ / జువాలజీ/ హిస్టరీ 2 పరీక్షలకు 3,895 మంది విద్యార్థులకు గానూ 3,647మంది హాజరైనట్లు వెల్లడించారు.

ఉగాది పురస్కారాలకు ఆహ్వానం

పెద్దపల్లి, మార్చి15: యాదవ చారిటబుల్ ట్రస్ట్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా ఆధ్వర్యంలో అందించే ఉగాది పురస్కారాల (20 25) కోసం నిష్ణాతులైన యాదవుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతియాదవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వారు మాట్లాడారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడి యా, సాహితి, సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ, మహిళా సాధికారత, స్వచ్ఛంద సేవ, విద్యా, ప్రతిభా పురస్కార్ రంగాల్లో నిష్ణాతులను ఎంపిక చేసి అవార్డులు అందజేస్తామని వెల్లడించారు. ఉగాది సందర్భంగా ఈ నెల 30న రంగాపూర్ పరిధిలోని రాధాకృష్ణ గార్డెన్‌లో సన్మానిస్తామని తెలిపారు. దరఖాస్తుల కోసం మంద భాస్కర్ యాదవ్ (91331 19919), ఆవుల రాజేశ్‌యాదవ్ (90106 61282) సంప్రదించాలని సూచించారు. ఇక్కడ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, గొడుగు రాజ్‌కుమార్, వేల్పుల నాగరాజుయాదవ్, ఉడత పర్వతాలుయాదవ్, కాసు తిరుపతి యాదవ్, రాములుయాదవ్, చేగొండ రవికుమార్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మల్లేశం యాదవ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
FCI శాఖ- 20321,మున్సిపల్ కాంప్లెక్స్, గోదావరిఖని, పెద్దపల్లి-505208

స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ACB శాఖ–20286, పెద్దపల్లి** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు **30.12.2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **30.12.2024** నాటికి **రూ. 8,78,937/- (ఎనిమిది లక్షల డబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందల ముప్పై ఏడు రూపాయలు మాత్రమే)** + వడ్డీ & వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత: 1. మహమ్మద్ అబ్దుల్ సాదిఖ్, తండ్రి అబ్దుల్ అఫ్జల్ ఇం.నం. 2/5/73, గరిబి స్ట్రీట్, పెద్దపల్లి – 505172, ఖాతా నం. 62233795431 8, **H/L, 62337955312** సురక్ష.

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **10.03.2025న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవి నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **07.03.2025** నాటికి **రూ. 8,73,624/- (ఎనిమిది లక్షల డబ్బై మూడు వేల ఆరువందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే)** + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ACB శాఖ–20286, పెద్దపల్లి.** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/ హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్–సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

రిజిస్టర్డ్ రిలీజ్ డీడ్ డాక్యుమెంట్ నం. 6096/2013, ప్రకారం శ్రీ మహమ్మద్ అబ్దుల్ సాదిఖ్, తండ్రి మహమ్మద్ అఫ్జల్ పేరున సబ్ జిల్లా పెద్దపల్లి మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్‌లోని మునిసిపాలిటీ, మండల పరిషత్ పెద్దపల్లి మరియు పెద్దపల్లి టౌన్, గరిబి స్ట్రీట్ వద్ద గల 252.00 చ.గజాల విస్తీర్ణం, ఆర్.సి.సి. రూఫ్ ఇం.నం. 2–5–73 ఆస్తి యావత్తు. **సరిహద్దులు:** తూర్పు: ఎం.డి. సర్వర్ ఇ.నం. 2–5–74, పడమర: ఎం.ఎ. సబీర్ ఓపెన్ ప్లాట్, ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఇతరుల ఖాళీ స్థలం.

ప్రదేశం: పెద్దపల్లి
తేది: 10.03.2025
సం/– అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా